
ఎదిగీ ఎదగనీ వయసులో యువతీ యువకుల్లో కొందరు అందం ఆకర్షణ మోజుల్లో పడిపోయి ఎత్తూ (పొడవూ) జిత్తూ గుణాలు, రంగు రంగు డిజైను డ్రస్సులూ, సినీహీరోల పోజులూ, హీరో హోండా (ఫ్రెండ్స్‌వి) బండ్లూ, ఆ షోకులకు భ్రమసిపోయి ప్రేమా దోమా కామంతో కళ్ళు (మూసుకొనిపోయి) మైకంలో మూన్నాళ్ళ ముచ్చటగా జీవితాలు ముగిస్తున్నారు. ఈ దీపం పురుగుల చందంగా అమ్మాయిలు ఆత్మహత్యలు చేసుకోవటానికి కారణభూతులవుతున్నారు. ఈ దుష్ చర్యలు నివారించటానికి, కనువిప్పు చేయటానికి ఈ కథా వ్యధ మీ ముందుంచుతున్నాను.




# వయసు కదలి కెరటాలు

ఎన్.జె. మాధవరావు

సత్యవతమ్మకు ఇద్దరు కూతుళ్ళు. మంజుల, మంజరి. సత్యవతమ్మ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినా భర్త మరణంతో ఇద్దరు ఆడపిల్లలను పేదరికం నీడ చాటున జాగ్రత్తగా పెంచి పెద్దజేసింది. పదవ తరగతి వరకు చదివించింది. సాంప్రదాయపు మేలిముసుగులో, సమాజపు కట్టుబాట్లలో హద్దులు మీరకుండా బుద్ధిమంతులను చేసింది. కానీ పేదరికపు ఛాయల నుంచి గొప్ప సంబంధాలు తేలేక గంతకు తగిన బొంతలు మాదిరిగా సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన రామనాథశాస్త్రి, శ్యామసుందరమూర్తిలతో నిరాడంబరంగా పెళ్ళిళ్ళు చేసింది. బ్రాహ్మణులు కనుక చిన్న చిన్న పౌరోహిత్యాలతో జీవితాలు నెట్టుకొస్తున్నారు.

మంజుల, రామనాథశాస్త్రికి ఇద్దరు కూతుళ్ళు కలిగారు. వాళ్ళ పేర్లు స్వరాజ్యం, సౌభాగ్యంలు. ఇంటర్ చదువుతున్నారు. శ్యాంసుందరమూర్తి మంజరికి సంతానం కలుగలేదు. అల్లుళ్ళతో సత్యవతమ్మ ఇంటి బాధ్యతలు నెట్టుకొస్తున్నది. స్వరాజ్యం, సౌభాగ్యం ఇద్దరికీ చదువు చక్కగా అబ్బుతున్నదో లేదో కానీ ఉన్నత కుటుంబంలో పుట్టిన వర్చస్సు, అందచందాలు, మేకప్పు సొగసులతో ఇంకా మెరుగులు దిద్దబడి స్కూల్ వాతావరణంలో అందరి కళ్ళకు ఆకర్షణీయంగా కనిపిస్తున్నారు. ఆ అక్కా చెల్లెళ్ళు స్వరాజ్యం, స్వరాజ్యం సౌభాగ్యంలు. స్కూల్ వాతావరణంలో 'స్వరా' 'శుభా'లుగా నాజూకు ఫేషన్ పేర్లతో పిలువబడుతున్నారు. మారిన పేర్లతో మరింత అందంగా సింగారంగా మారిపోయారు.

నేటి ఆధునిక సమాజ పోకడలకు తగినట్లుగా అబ్బాయిలూ, అమ్మాయిలూ వయసు పొంకాలతో అందరి దృష్టిలో సెన్సేషన్ క్రియేటివ్ చేస్తున్నారు.

"స్వరాజ్యం, సౌభాగ్యం మీరిద్దరూ ఆడపిల్లలు కదా! లంగా వోణీలతో ముచ్చటగా వుండాలికానీ, అలా మగపిల్లగాళ్ళలా ఆ ప్యాంట్ షర్టలతో కాలేజీలకు వెళితే అబ్బా! అందరి దృష్టి మీ మీద పడి కళ్ళప్పగించి చూడరా? ఇదేం సోద్యమే పిల్లల్లారా!" అన్నది దూరపు బంధువు బామ్మ రుక్మిణమ్మ.

"నీ చత్వారపు కళ్ళకు ఎబ్బెట్టుగా అనిపించినా ఈనాటి ఆధునిక లోకానికి ఇవి కామన్ డ్రెస్సులే. ఇందులో విడ్డూరం పడాల్సిన పనేం లేదు. ఎంత చెప్పినా నీకేం అర్థం కాదు కానీ మాతో ముచ్చట్లు పెట్టాల్సిన అవసరం మీకేమొచ్చింది. మా తరానికీ మీ తరానికీ తగిన మాటలేముంటాయి. ముందు అది చెప్పు" అన్నది స్వర ఆరిందలా.

"అదికాదు స్వరాజ్యం...."

"మా పేర్లను సుకుమారంగా స్మార్ట్‌గా పిలువు 'స్వరా' అనీ నన్నూ, 'శుభా' అని అక్కయ్యను పిలవాలి."

ఆశ్చర్యంగా ముక్కుపై వేలేసుకుని "అబ్బా సరి సరి స్వరా! రేపు పెళ్ళి చూపులకు కూర్చోవలసి వచ్చినప్పుడు ఇలాంటి డ్రెస్సుల్లో వుంటే ఎలా? అంతేగాకుండా బ్రాహ్మణ కులంలో పుట్టి సంస్కృతీ సాంప్రదాయాలతో మెలగాలి కానీ ఇలా అలగాజనం మాదిరిగా పెళ్ళివాళ్ళ ముందు కనిపిస్తే ఆశ్చర్యపోయి అసహ్యించుకోరు? ముఖం ముందే నవ్వుకోరూ? అందుకోసమే"

"స్టాపిట్! మూల కూర్చునే ముసలమ్మ మాటలు మాట్లాడకండి. ఏ కులంలో పుడితే నేమీ నేటి కల్చర్‌కు తగినట్లుగా వుండటం, మాట్లాడం మా హేబిట్. మమ్ములను కించ పరచవద్దు. మా వయస్కుల నేచర్ అదంతే!"

"అది కాదమ్మా!"

"మీరేం మాట్లాడవద్దు. మా వయసు ముచ్చటలను మమ్ములను తీర్చుకోనీయండి. మీరిక సెలవు తీసుకుని వెళ్ళిపోవచ్చు" శుభ ఆవేశంగా అనగానే రుక్మిణమ్మ ముఖం కోపం, సిగ్గుతో ముకుళితమైంది.

"శుభా చిన్నా పెద్దా లేకుండా అలాగేనా మాట్లాడేది? మన కుల మర్యాదలు విడిచిపెట్టి అహంకారంతో ప్రవర్తిస్తే నాకే మీ పట్ల అసహ్యం కలుగుతున్నది. స్వరా! పెద్దదానివైన నీకైనా జ్ఞానం ఉండక్కర్లేదా? చెల్లెల్ని మందలించాల్సిన బాధ్యత నీకు లేదా? వయసులు రాగానే సరా బుద్ధి ఉండక్కర్లేదా?" మంజులమ్మ ఏడుస్తూ చేతులతో ముఖం దాచుకుంది.

"అది కాదమ్మా! ఆ రుక్మిణి బామ్మ పెళ్ళి పేరంటాల ముచ్చటలూ, పాంటూ షర్టు డ్రస్సులు విషయాలు గుచ్చి గుచ్చి అడుగుతూ వుంటే దులపటం సబబె అనిపించింది. మేం చదువుకునే ఈ వయస్సులో ఈ మాటలు మంట పుట్టించవా? నువ్వే చెప్పమ్మా" అన్నది స్వర దిగులుగా.

"అదికాదు స్వరా! ముందు పెద్దలను గౌరవించటం నేర్చుకోండి. మీ కాలేజీలో లెక్చరర్స్ ముందు వినయవిధేయతలతో ఎలా మెలుగుతారో అలాగే మన పెద్దల పట్ల వినయవిధేయతలు ప్రకటించండి. ముందు ఆ రుక్మిణమ్మ బామ్మకు క్షమాపణలు చెప్పండి. ఊ చెప్పండి" కఠినంగా అరిచింది.

"అలాగేనమ్మా" అంటూ రుక్మిణమ్మ బామ్మ దగ్గరికి వెళ్ళి కాళ్ళు పట్టుకుని "క్షమించండి బామ్మా! పెద్దలని చూడకుండా నోటికొచ్చినట్లు మాట్లాడినదానికి మన్నించండి!" వేడుకున్నది.

"సరే సరే ఈ పిల్లలని అని ఏముందిలే ఈ వయసువాళ్ళే అంత.. వీళ్ళని మార్చటం ఎవరి తరం .. మంజులమ్మా.. ఇక పిల్లల్నేం అనకునే వెళ్ళొస్తానమ్మా" లేచి వెళ్ళిపోయింది రుక్మిణమ్మ.

❋ ❋ ❋

కాలచక్రంలో ఒక సంవత్సరం గడిచిపోయింది. మంజులమ్మ, మంజరమ్మలుగా వృద్ధాప్యపు ముడుతలతో మారిపోయారు. స్వర, శుభలు ఒక సంవత్సరం చదువులో ముందుకురికారు. ఫ్యాషన్స్, అందచందాల్లో

## నావాడు నాలాగే ఫాస్ట్‌గా...

చేతిలో సినిమాల్లేక టైంపాస్ కోసం బాయ్ ఫ్రెండ్స్‌తో తిరుగుతున్న షమితాశెట్టిని 'పెళ్ళెప్పుడని' అడిగితే మనకర్థం కాని రీతిలో తలాడించింది. 'పోనీ కాబోయే వాడు ఎలా ఉండాలో చెప్పమ్మడూ?' అంటే మాత్రం ఉషారుగా "కాబోయే నావాడు నాలానే చాలా ఫాస్ట్‌గా ఉండాలి. ఉసూరుమంటూ ఉండే మనుషుల్ని చూస్తే నాకసహ్యం. అందుకే వచ్చేవాడు నాలాంటి వాడైతే చాలు. వాడికోసమే వెతుకుతున్నా.." అంటూ అసలు విషయం చెప్పింది. ఇద్దరూ ఫాస్టయితే కొంచెం కష్టమేమో?!



## విఫలమైన ఐక్య రాజ్య సమితి సర్వే

ప్రపంచ ఐక్యరాజ్యసమితి తలపెట్టిన ఒక సర్వే విఫలమయింది. దానికి కారణాలు తాము రూపొందించిన ప్రశ్నలో వాడిన పదాలు మెంబరు దేశాలకు అర్థంకాక జవాబులు రాకపోవటమే అని తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి వివిధ దేశాలకు పంపిన ప్రశ్న ఇది.

ప్ర : మిగతా ప్రపంచాన్నంతా ఆవరించి ఉన్న ఆహార కొరత సమస్యపై సమితి రూపొందించిన పరిష్కారాల మీద మీ అభిప్రాయాలు దయచేసి నిజాయితీపరంగా తెలియచేయండి అని. ఈ ప్రశ్నకు వివిధ దేశాల స్పందన ఇలా ఉంది.

ఆఫ్రికా దేశాలకి  ఆహారం అంటే ఏమిటో తెలియలేదుట. భారత్ దేశానికి నిజాయితీ పరంగా అంటే ఏమిటో తెలియలేదుట. యూరప్ దేశాలకి కొరత అంటే ఏమిటో తెలియలేదుట. చైనా దేశానికి అభిప్రాయము అంటే ఏమిటో తెలియలేదుట. మిడిల్ ఈస్ట్ దేశాలకి పరిష్కారాలు అంటే ఏమిటో తెలియలేదుట. దక్షిణ అమెరికా వారికి దయచేసి అంటే ఏమిటో తెలియలేదుట. చివరిగా, అమెరికా వారికి మిగతా ప్రపంచం అంటే ఏమిటో తెలియలేదుట.

– వి.కె. మోహన్

మెరుపుతీగలయ్యారు. మంజరమ్మ గవర్నమెంట్ స్కూల్‌లో 'మధ్యాహ్న భోజనం' వంట మనిషిగా ఒక వ్యాపకంలో స్థిరపడిపోయింది.

స్వర కాలేజీలో సిన్సియర్‌గా వుంటోంది. కాలేజీకి వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు తల వంచుకుని వస్తుంది. మితభాషిణిగా వుంటుంది. తన సన్నిహిత మిత్రురాళ్ళతో అతి తక్కువగానే మాట్లాడుతుంది. కొంచెం లోక జ్ఞానం తెలిసిన అమ్మాయి అని ఆమెను చూసిన వాళ్ళు అనుకుంటారు.

ఒక రోజు స్వర కాలేజీనుండి రోడ్‌వైపు వస్తున్నది. "హలో స్వరగారూ!" వినిపించింది. అయినా ఆమె పట్టించుకోలేదు. మళ్ళీ "హలో స్వరగారూ!" వినిపించింది. తల తిప్పి చూసింది. తన క్లాసులోని హైక్లాసు సుందరుడు ప్రణయ్. ఎం.ఎల్.ఏ.గారి అబ్బాయి పిలుస్తున్నాడు. విధిలేక ఆగాల్సి వచ్చింది. ప్రణయ్ దగ్గరికి వచ్చి "సారీ నా వల్ల మీకు ట్రబుల్ అయినట్లుంది. ఏమనుకోరు కదా!" మన్నింపు మాటలు పలికాడు ప్రణయ్.

"ఇబ్బందేమున్నది. అవసరం వుండే పిలిచారు కదా! పిలిచినప్పుడు ఆగాల్సిందే కదా!" అన్నది శాంతంగా.

"అర్థం చేసుకున్నారు కనుక సరిపోయింది. అపార్థం చేసుకుంటే ఇబ్బంది కలిగేది" అన్నాడు వినయంగా.

"నాతో పనేమిటో చెప్పండి. మా ఊరికి వెళ్ళే బస్సు ఇప్పుడున్నది. ఆలస్యమయితే తప్పిపోతుంది" ఆలస్యానికి నొచ్చుకుంటూ.

"కొంచెం మీ నోట్సు కావాలి. మీ నోట్స్ అయితే అందంగా ముత్యాల సరాలుగా వుండి చక్కగా అర్థం అవుతాయి. అవన్నీ రాసుకుని రేపు కాలేజీ టైమ్‌కు ఇస్తాను."

"సరే ఇదిగో తీసుకోండి రేపటికి ఇవ్వాలి మరి"

"తప్పకుండా" నోట్స్ తీసుకుని "థాంక్స్ మాట కాదనకుండా ఇచ్చినందుకు"

"ఫరవాలేదు మరి నే వెళ్ళొస్తా" అంటూ అతని సమాధానం కోసం ఎదురు చూడకుండా ముందుకు కదిలింది. ప్రణయ్ తన రొట్టె విరిగి నేతిలో పడిపోయినట్లు సంబరపడిపోయాడు.

ప్రణయ్ ఫ్రెండ్స్ 'ఎం.ఎల్.ఏ.గారి అబ్బాయి అనిపించుకున్నాడు. తన పేరును సార్థం చేసుకున్నాడు' అనుకున్నారు.

❋ ❋ ❋

కాలేజీ టైంలోనే మెయిన్ గేటు దగ్గరనే ప్రణయ్ స్వరకు ఆమె నోట్స్ బుక్ ఇచ్చి థాంక్స్ చెప్పి బయటకు వెళ్ళిపోయాడు. స్వర కాలేజీకి వెళ్ళిపోయింది.

సాయంత్రం కాలేజీ వదిలి ఎప్పటిలాగే తమ ఊరు బస్సు బోయినిపల్లి – అనంతపల్లి ఎక్కి బోయినిపల్లి స్టేజిలో దిగి ఇంటికి వెళ్ళిపోయింది.

కాలకృత్యాలన్నీ తీర్చుకుని ఫ్రెష్‌గా తయారయ్యి కాలేజీలో రాసుకున్న రఫ్ నోట్స్‌ను ఫెయిర్ నోట్సు బుక్‌లో రాసుకునేందుకు నోట్ బుక్ తెరవగానే ఒక అందమైన లెటర్ ఒళ్ళో పడింది. స్వర కవరు తెరిచి చూసింది భయం భయంగా.

"ప్రియమైన స్వరా! నీపేరెంత అందమైనదో నీ రూపమంత అపురూపమైనది. నీ రూపమెంత అపురూపమైనదో నీ స్వరమంత మధురమైనది. నీ స్వరమాధుర్యంతో, అపురూప అందంతో నా మనసులో నిండిపోయావు. నా హృదయంలో నిన్ను పదిలపరచుకున్నాను. ఇవన్నీ కవిత్వాలుగా రాయటానికి నువ్వే కారణం. కారణభూతురాలివైన నువ్వు కమ్మని అనుభూతులనిస్తున్నావు. ఇంత అపురూపమైనదానివైన నిన్ను ప్రేమించకుండా ఉండలేకపోతున్నాను. నా ప్రేమను దోచుకున్న అందమైన దొంగను నేను దొరసానిగా చేసుకోవాలనీ నా ఆకాంక్ష. నా ఆరాధనతో పూజిస్తున్నాను. నా పూజా పుష్పానివి నువ్వు. మన కాలేజీలో ఎందరో అమ్మాయిలు నన్ను ఇష్టపడుతున్నారు. నేను మాత్రం నిన్ను ఇష్టపడుతున్నాను. ఇష్టమైన నెచ్చెలి నా కౌగిలిలో కరిగిపోవాలి. నిన్ను నా దాన్ని చేసుకోలేనిది నా జన్మ వృథా అవుతుంది. డబ్బున్నవాళ్ళల్లో అధికారం వున్నవాళ్ళల్లో నేను ప్రథముణ్ణి కాలేజీలో. అంతే కాదు ఎం.ఎల్.ఏ. ప్రజా నాయకుని గారాల పుత్రుణ్ణి. కాలేజీలో నేను చెప్పేది వేదం. నా కోసం రేపు ప్రశాంత్ లాడ్జిలో 1 వ గదిలోకి రా. ఎయిర్ కండిషన్ దిలే. మనం ఎంజాయ్‌ను సెలబ్రేట్ చేసుకుందాం. నీ పేద బ్రాహ్మణ కుటుంబంలోకి నా అంత మంచివాడు, డబ్బున్నవాడు రాలేడు. దొరికిన అవకాశం జారవిడుచుకోకు. నా సర్వస్వం నువ్వు. నీ సర్వస్వం నేను కావాలి. ఇంత మంచి లక్కీ ఛాన్సు నీకు జన్మలో రాదు. లైఫ్ లాంగ్  నీకు సకల భోగ సదుపాయాలు అందిస్తాను. నా ప్రేమాభిషేకంలో తరించిపో. నన్ను జారవిడుకునేంత వెర్రిదానివని నేనను కోను. జ్ఞాపకం వుంచుకో. నీకోసం పరితపించే నీ ప్రియ స్నేహ సహృదయుడు – ప్రణయ్."

ఉత్తరం చదువుతూనే స్వర చేతి పిడికిలిలో ఉత్తరం నలిగిపోయింది. ధ్వంసం అయిపోయింది. స్వర శరీరమంతా వణికిపోయింది. ఆ బాధా ఆందోళనకు కంపించిపోయింది. నా కులం ఏమిట? ఆ త్రాష్టుడి కులమేమిటి? మా సంస్కృతీ సాంప్రదాయాలేమిటి? నా మనఃస్థితి ఏమిటి? నా సిన్సియారిటీ ఏమిటి? ఆ డర్టీరోగ్ కామం కళ్ళకు ఈ పవిత్ర స్వర సర్వం పోగొట్టుకుంటుందా? నెవర్ అలా జరగదు. అలా కాదు. ఛీ ఛీ.. ఆలోచిస్తుంటేనే అసహ్యం వేస్తోంది. ఈ విషయంతో ఆ ప్రదేశమంతా అస్తవ్యస్తంగా తయారయింది. ఆ ప్రదేశం అపవిత్రం అయినట్టు భావన కలిగింది. ఈ ఉత్తరం తాకిన  అపవిత్రంతో ఈ శరీరం ఉండకూడదు. చావాలి.. అవును తప్పక చచ్చిపోవాలి. స్థిర నిశ్చయం చేసుకుంది. లేచింది. బయటకు తొంగి చూసింది. జనసంచారం లేదు. లోపలికి వచ్చి మంచంపై స్టూలు వేసుకుని సీలింగ్ ఫ్యానుకు తాడు కట్టి ఉరి తయారుచేసి మెడకు తగిలించుకుని స్టూల్‌ను తన్నింది. అంతే.

మరుసటి రోజు ఈ వార్త దావానలంలా అంతటా పాకింది. జూనియర్ కాలేజీలో తెలిసిపోయింది. ప్రిన్స్‌పాల్ ప్రార్థనా సమయంలో అందరినీ నిలబెట్టి ఒక ఐదు నిముషాలు మౌన సంతాపం పాటించి కాలేజీకి సెలవు ప్రకటించారు. ప్రణయ్ హృదయం కొంత ఆందోళన చెందినా తర్వాత దులపరించుకుని తల ఎగరవేసి ఎప్పటిలా హుషారుగానే వున్నాడు. కానీ స్వర స్నేహితులు మాత్రం ఎంతో చింతించారు. ఎంత సిన్సియర్ అమ్మాయి ఎంత మంచి సుగుణాల రాశి.. ఎలాగయింది. ఎక్కడ తప్పు జరిగింది అనుకున్నారు. కానీ వాళ్ళకు మనసు మనసులో లేదు. "స్వర ఇంటికెళ్ళొద్దామా"అన్నది క్లోజ్ ఫ్రెండ్ సరళ. 'సరే వెళ్దాం పదా" అని స్నేహితులందరూ కలిసి బయలుదేరారు.

స్వర ఇల్లంతా శోకసముద్రంలో మునినిగి వుంది. ఎంత ఓదార్చినా లాభం లేకపోగా ఓదార్చేవాళ్ళు కూడా ఏడవసాగారు. 'ఎవరిని నొప్పించి ఎరుగని స్వర మనసుకెవరు అపకారం తలపెట్టారు?" ఎవరికీ అంతుబట్టటం లేదు. ఎలాగోలా ఊరి సహకారంతో స్వర దహన సంస్కారాలు పూర్తిచేశారు. కానీ శుభ అక్కడి వాతావరణంకు వ్యతిరేకంగా వుంది. మౌనంగా వుండి ఆలోచిస్తున్నట్లుగా వుంది. స్వర స్నేహితురాళ్ళకు శుభ మనస్తత్వం అర్థం కాలేదు.

కాలచక్రం జీవితంలోని సంఘటనలతో సంబంధం లేకుండా నిర్విరామంగా పరిభ్రమిస్తూనే వుంటుంది. కాలగమనంలో అందరూ అదృష్ట, దురదృష్ట సంఘటనలతో కొంతకాలం కలతచెందినా కాలక్రమేణా మరచిపోవటం సహజంగా జరుగుతుంది.

శుభ ఎప్పటిలా ఉత్సాహంగా, జల్సాగానే గడుపుతున్నది. చదువుకన్నా మిన్నగా ఎంజాయ్ చేస్తూ వ్యాపకాలతో చైతన్యానికి ప్రతీకలా గడుపుతున్నది. శుభ ప్రేమాయణంలో పడినట్లు, బాయ్‌ఫ్రెండ్స్‌తో తిరుగు తున్నది. ఇంట్లో ఎవరి నిత్యకృత్యాలతో వారు గడుపుతున్నారు. శుభ ఇంట్లో నోట్స్ రాయటంగానీ స్టడీ చేయటంగానీ చేయటం లేదు. ఎవరి మాటా వినదు. ఏం చెప్పినా చేయదు. తన పనులేమిటో తన కథలేమిటో తనవి. ఎప్పుడూ ఎవరితోనో తిరుగుతూనే వుంటుంది స్వేచ్ఛాజీవిలా.

శుభ ఒక రోజు బస్‌స్టాప్ దగ్గర నిలబడితే కాలేజీ స్టూడెంట్ హరిప్రసాద్ హీరో హోండాపై పోతూ బస్‌స్టాప్ వైపు చూసి "హలో శుభ గారూ! కాలేజీకేనా నేను లిఫ్ట్ ఇస్తాను రా" పిలిచాడు.

"ఓ నువ్వా హరిప్రసాద్! పద పద" అంటూ హీరో హోండా వెనుక సీటుపై ఎక్కి కూర్చుంది. బండి కరీంనగర్ సిటీవైపు దూసుకెళ్ళింది. మార్గమధ్యంలో హరిప్రసాద్ శుభతో మాటల ధోరణి పెట్టాడు. "శుభగారూ! రోజూ బస్సులోనేనా కాలేజీకి వచ్చేది?" "అవును" శుభ ముక్తసరిగా సమాధానమిచ్చింది.

"బస్ పాస్ తీసుకున్నారా?"

"అవును తీసుకున్నాను."

"రోజూ బస్సులో నిలుచుని రావటం ఇబ్బందిగా వుండదా?"

"ఇబ్బందేమీ లేదు. బస్సులో కూర్చునే వస్తాను. లేడీస్ సీట్లో కూర్చున్న మగవాళ్ళను లేపి కూర్చుంటాను. కానీ నన్ను మీరు 'మీరు' అని మన్నించి మాట్లాడటం మాత్రం ఇబ్బందిగా వుంది. శుభ అని పేరుపెట్టి పిలిస్తే చాలు"

"ఔను శుభా! మీరు బ్రాహ్మణులు కదా! మీకు ఆచార వ్యవహారాలు, మాటపట్టింపులు ఎక్కువగా వుంటాయట కదా! మరి మేం హరిజనులం కదా! మాకవన్నీ వుండవు కదా! మరి మన మధ్య స్నేహం"

"నాన్సెన్స్ కాలేజీ స్టూడెంట్‌వై వుండీ అలా మాట్లాడతావేంటి? మనకవన్నీ ఉండవు. ఉండకూడదు అదంతే."

"మరి అలాగైతే రోజూ నా బండిమీద కాలేజీకి వస్తావా?"

"మరైతే రోజూ కాలేజీ నుంచి ఇంటికి తీసుకుని వస్తావా?"

"తప్పకుండా" కానీ మీ అక్క ఆత్మహత్య చేసుకోవటం నీకేం అనిపించలేదా?" సందిగ్ధంగా అడిగాడు హరిప్రసాద్.

"అనిపించడానికేం వుంది. అదొక పిరికి సన్యాసి. ఒట్టి భయస్తురాలు. పాత చింతకాయ పచ్చడి. అయినా దాని మనస్తత్వానికీ, నా మనస్తత్వానికీ పోలికేమిటి? అది అదే, నేను నేనే. దట్సాల్." నిర్భయంగా అంది శుభ.

"నువ్వెప్పుడూ ఎంజాయ్‌ను ఆహ్వానిస్తున్న దానిలా జల్సా కులాసా తీర్చుకునేదానిలా హుషారుగా వుంటావు. నీకేం సమస్యలు ఉండవా?" హరిప్రసాద్ ప్రశ్నార్థకం.

"స్టూడెంట్ లైఫ్ గడిపేవాళ్ళకు ఖుషీ ఖుషీగా వుండాలని కోరుకోవాలి. మనకిప్పటి

## పుస్తకాలు

### రంగుల చినుకులు

కవితా సంకలనం

రచన : ఇమ్మిడిశెట్టి చక్రపాణి

వెల రూ. 25/-

ప్రతులకు : ఇండియన్ హైకూ క్లబ్, 6-5, 6వ వీధి, శారదానగర్, అనకాపల్లి 531 001.

కొన్నేళ్ళుగా కవి ఆర్ద్రతతో హృదయం నుండి చినుకు చినుకుగా పుడమి మీద రాలిన కవితలను పోగుచేసి పాత్రలో పోసి ఇచ్చారు ఆస్వాదించమని. ప్రముఖ సాహితీవేత్త అద్దేపల్లి రామమోహనరావు తమ ముందుమాటలో చినుకులకు రంగులు అద్దుతున్న కె.వి. అని కితాబు యిచ్చి ఈ సంకలనానికి 'రంగుల చినుకులు' అని నామకరణం చేశారు.

అమ్మ అంటే ఒక రసాన్విత కావ్యం అని ఉగ్గుపాలు పోసి పెంచిన అమ్మతో ప్రారంభించి, మనిషి ఎదిగి మమతానురాగాలు పంచిపెట్టాలి అని అంటాడు కవి. ఆపై, ఎంత ఎదిగావన్నది కాదు, ఎంత ఒదిగావన్నది ముఖ్యం అని కూడా అంటాడు.

నేల రాలిన విత్తు ఆశల చివుళ్ళలో నేలను పొడుచుకొని మొలకెత్తలేనా అని అడుగుతుంది. ఎంత ఆశాభావం, తొణికిసలాడిన జీవం. మనిషి ఎన్నడూ ఒంటరివాడు కాదు. ఆత్మీయతలు, అనుబంధాలు మనిషికి తోడు నీడలు.

టెలివిజన్ చానళ్ళ హోరులతో పుస్తకాలకు దూరమైపోతున్న మనిషికి గ్రంథాలయం, గంటలు మ్రోగని దేవాలయం అని గుర్తు చేస్తాడు.

పదవులు, స్వార్థాలు, స్కాంలు నానాటికీ పెరిగేవాటి మహిమను నేల చిన్నబోయింది అని ఆవేదన చెందుతాడు.

ఇంకా ఎన్నెన్నో వైవిధ్యంగల కవితా వస్తువులతో రంగుల చినుకులతో ఇంద్ర చాపాన్నే వెలయించాడు కవి. మృదువైన ఈ చినుకులలో పాఠకుని మనసు సేద తీరుతుంది. ద్వా.నా. శాస్త్రిగారన్నట్లు మృదువుగా సాగే కవిత్వం కవి వ్యక్తిత్వానికి దర్పణం. ఈ రంగుల చినుకులు తొలకరివంటి తొలి ప్రయత్నం కాగా, మరింత ఎదిగి స్వాతి జల్లులు కురిపించే తపన కవిలో కనిపిస్తుంది.

**- వాసిరాజు రంగారావు**



"నుంచి సమస్యలెందుకు? నువ్వే చెప్పు హరీ?"

"అవునవును నువ్వన్నదీ నిజమే"

"మరి మనం అప్పుడప్పుడూ సినిమాలు, షికార్లు చేస్తూ ఎంజాయ్ చేద్దామా?"

"ఎంజాయ్ చేయటమంటే నాకు ప్రాణం లేచి వస్తుంది"

"మీ ఇంట్లో ఎవరూ ఏమీ అనుకోరా? నిన్నేమీ అనరా? నీకేం అనిపించదా?" సందేహంగా అడిగాడు హరి.

"ఎవరేం అనుకున్నా కేర్ చెయ్యను. నా లైఫ్ నా ఇష్టం. దట్సాల్" అన్నది శుభ గర్వంగా. కాలేజీ వచ్చింది. మెయిన్ గేటు ముందే బండి ఆపాడు. శుభ బండి దిగి వెళ్ళిపోయింది. బండి స్టాండ్ వేసి హోటల్లో జొరబడ్డాడు.

శుభ హరిప్రసాద్‌లు రోజూ బోయినిపల్లి-కరీంనగర్, కరీంనగర్-బోయినిపల్లికి, కాలేజీలకు, షికార్లకు హీరో హోండాపై క్రమం తప్పకుండా తిరుగుతున్నారు. వారి స్నేహ విహారాలు అలా సాగుతుండగా ఒక రోజు శ్యాంసుందరమూర్తి శుభ హరిప్రసాద్ బండి ప్రయాణానికి బ్రేక్ వేశాడు. ఇద్దరూ బెదిరిపోయారు. "మా చిన్నాన్నగారు" అన్నది భయపడుతూ శుభ.

"మీరా అయ్యగారు" అన్నాడు బెదిరిపోతూ హరిప్రసాద్.

"అవును. శ్యాంసుందరమూర్తినే. మా శుభ చిన్నాన్ననే. మీరు కాలేజీ పేరు చెప్పి షికార్లు, ప్రేమయాత్రలు చేస్తున్నారా? మీ వయసులు ఏమిటి? పద్దెనిమిది దాటని వయస్సుల్లో మీకు చదువు సంధ్యలు తప్ప ప్రేమవిహారాలు కావాల్సి వచ్చాయా? రాస్కెల్ మా శుభను వశం చేసుకుంటావురా స్కౌండ్రల్" కోపాగ్రావేశాలు శ్రుతిమించి హరిప్రసాద్ చెంప చెళ్ళు మనిపించాడు. ఆ చెంప దెబ్బ శబ్దానికి ఈ లోకంలోకి వచ్చింది శుభ. "చిన్నాన్నా" అతన్నేం అనకండి. తప్పంతా నాదే" అన్నది నిర్భయంగా.

"ఏమే రాక్షసీ! కామకేళీలు కావాల్సి వచ్చాయా?" అంటూ ఆమె చెంప కూడా చెళ్ళు మనిపించాడు. హరిప్రసాద్ బిత్తరపోయాడు. వణికిపోయాడు. పారిపోవాలనుకున్నాడు.

"నువ్వు మా పెద్దలందరి కళ్ళుగప్పి కాలేజీ ఎగ్గొట్టి మగ తోడును దొరకబట్టుకునీ అదీ హరిజనుణ్ణి ఒళ్ళో వేసుకుని తిరుగుతూ వుంటే సిగ్గనుపించటం లేదా.. అగ్ని హోత్రంలాంటి బ్రాహ్మణ కులంలో పుట్టీ, మురికి కూపం లాంటి మాదిగవానితో తిరగటం అసభ్యం, అసహ్యం వేస్తున్నది. ఈ నీచుడు నీకు ప్రియుడు అని వినటానికీ అనటానికీ నాకెంతో కంపుకొడుతున్నది. ఛీ ఛీ.. నువ్వు బ్రతికేకన్నా చావటం నయం. ఛీ.. వెళ్ళిపోవే" ఉగ్రంగా శుభను తోసేశాడు.

"ఏం శ్యాంసుందరమూర్తిగారూ! నీ కులంలో ఏం గొప్ప పనులు చేశారు? ఎన్ని కుటుంబాలను ఆదుకున్నారు? ఎన్ని పెళ్ళిళ్ళు ఖర్చులు భరించి చేశారు? ఎవరిని ఉద్ధరించారు? మీరు నాకు పెద్దగాదు. సామాన్య మామూలు చిన్నాన్న. నీ వల్ల నాకేం ఉపయోగం లేదు. నీ మాటలు వినవలసిన అవసరం అసలు లేదు. నా సంరక్షకునివి కూడా కాదు. మీరు నాకు పెద్దగా ఏం చెప్పినా వినుకాక వినను. మీరే వెళ్ళిపొండి. మా దారిన మేము పోతాం. బై" అంటూ "హరిప్రసాద్ పద అతనితో మనకేం పని పద.."

హరిప్రసాద్ బండి స్టార్ట్ చేశాడు. వెనుక సీట్లో శుభ కూర్చుంది. బండి కది లింది. శ్యాంసుందరమూర్తి తలబాదుకుని ఇంటి వైపు కదిలాడు. అక్కడ గుమి గూడిన జనం ఒక్కొక్కరూ ఎవరిదారిన వాళ్ళు వెళ్ళి పోయారు.

హరిప్రసాద్ శుభను కరీం నగర్‌లోని తన ఫ్రెండ్ ఇంటికి తీసుకొని పోయాడు. ఒక్కడే తరుణ్ రూం తీసుకుని వుంటున్నాడు. తరుణ్ ఉదయమే ఇంటి తాళం చెవి ఇచ్చి "రెండు రోజుల దాకా రాను. చాలా అర్జంటు పనిమీద ఊరెళ్ళిపోతున్నాను. అందాక ఈ రూం వాడుకో, రూం నీట్‌గా వుంచు. అందుకే నీకిచ్చిపోతున్నాను" అని చెప్పి వెళ్ళాడు. ఇప్పుడు రూం అవసరం వచ్చింది. బండి దిగి స్టాండ్ వేసి గది తలుపుల తాళం తీసి లోపలికి వెళ్ళారు. శుభ హరి ప్రసాద్‌ను అనుసరించింది. రూం నీట్‌గా వుంది. మంచంలో ఆసీనులైన తర్వాత "హరీ మొదట హోటల్‌కెళ్ళి ఏమైనా టిఫిన్ తే ఆకలిగా వుంది" అనగానే 'సరే' అని హరి ప్రసాద్ వెళ్ళిపోయాడు. శుభ లేచి వెళ్ళి బాత్‌రూంకెళ్ళి కాలకృత్యాలు తీర్చుకుని ఫ్రెష్‌గా తయారయ్యి వచ్చి మేకప్ చేసుకుని కూర్చుంది.

శుభ మనసు నిండా ఆలోచనలతో ఆమెకు ఎక్కడలేని హుషారు ఆవహించింది. ఇంతలో హరిప్రసాద్ టిఫిన్ పొట్లాంతో వచ్చాడు. అలాగే వాటర్ బాటిల్స్ రెండు తెచ్చి అందించి, "నేను హోటల్‌లోనే టిఫిన్ చేశాను. నువ్వు కానిచ్చెయ్యి" అని కొంచెంసేపు ఆగి "శుభా నువ్వు మీ చిన్నాన్నతో అలా మాట్లాడటం ఏం బాగోలేదు. పెద్దలను గౌరవించటం మన సాంప్రదాయం. అంతేకాదు మీ కుటుంబంలో ఇలాంటి ఆచారాలు, వ్యవహారాలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. నువ్వు అక్కడ ఆవేశంగా అన్నదానికి నాకే భయం వేసింది. కానీ అప్పుడు అక్కడ నువ్వు చెప్పినట్టే విని తర్వాత ఆలోచించి చూస్తే నీ పద్ధతి బాగోలేదేమో అని అనిపించింది" అన్నాడు నెమ్మదిగా.

"నీ మన్నింపు వాక్యాలు, శాంతి వచనాలు ఇంకాపుతావా. ఆడపిల్లకే లేని బిడియం, భయం భక్తులూ నీతి నియమాలు నీకెందుకున్నాయి. కాలేజీ స్టూడెంట్‌వయి వుండీ హీరో లక్షణాలు వదిలేసి, జీరో మనిషిలా ప్రవర్తిస్తున్నావేమిటి? నిన్ను చూస్తే జాలేస్తోంది.

## గవర్నమెంట్ జాబ్ బెటర్!

ఒకప్పుడు క్షణం తీరిక లేకుండా బిజీగా గడిపిన మీనాకి, పాపం కాలం గడవడమే కష్టంగా ఉందేమో! "గవర్నమెంట్ జాబైతే బెటర్. అవకాశాలతో సంబంధం లేకుండా ఓపిక నశించేంత వరకూ పని చేయవచ్చు" అంటూ వ్యాఖ్యానించింది. కరెస్పాండెన్స్ కోర్స్‌లో బి.ఎ.పూర్తి చేసి, ప్రస్తుతం ఎం.ఎ. చేస్తున్న మీనా ఓ ప్రభుత్వ ఉద్యోగానికి అప్లికేషన్ పెట్టుకుందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. అసలు విషయం ముందు ముందు కానీ తెలియదు.

నవ్వుబుద్దేస్తోంది." కిలకిలా నవ్వి టిఫిన్ తినటం పూర్తి చేసి వాటర్ బాటిల్‌లోని నీళ్ళు త్రాగటం పూర్తి చేసి "హరీ థాంక్స్ టిఫిన్ తెచ్చినందుకు. అది సరేగానీ నీతో ముఖ్య విషయం మాట్లాడాలి. గుండె నిండా ధైర్యం నింపుకొని, విను. మనం ఎక్కడికైనా వెళ్ళి గుళ్ళో పెళ్ళి చేసుకుని సిటీలో కాపురం పెడదామా? సీరియస్‌గానే అడుగుతున్నాను. సిన్సియర్‌గా జవాబు చెప్పు" శుభ గంభీరంగా, ధైర్యంగా ఖచ్చితంగా హరిని అడిగింది.

"అబ్బో పెళ్ళే. మనమే.. నాకు పెళ్ళి ఆలోచనలు లేవు. చదువింకా చదువుకునీ, ప్రయోజకుడనై, మా అమ్మా నాన్నల కష్టార్జితానికి రుణం తీర్చుకుని ఆదుకోవాలి. మంచి స్థితికి చేరుకోవాలి. నాకు నీ పెళ్ళి ఆలోచనలు అసహ్యం, జుగుప్స వేస్తున్నది." కాస్త ధైర్యం పుంజుకుని అన్నాడు హరి.

"ఛీ ఛీ నీతో స్నేహం, కలిసి తిరగటం, కలిసి సినిమాలు చూడటం నాటకమన్నమాట. బండి మీద తిప్పి అందరి దృష్టిలో పడేయటం మోసమేనన్న మాట. నాతో అంత చనువుగా ఎందుకు ప్రవర్తించావు? ప్రేమతో ఈ టిఫిన్, ఈ రూం సదుపాయం ఎందుకు చేశావు? ఇంతసేపు కబుర్లు ఎందుకు చెప్పావు? నీ మనసులో ఏముందో ఎంత విషముందో కక్కేయి" ఏడుస్తూ అరిచింది.

మనం కాలేజీ ఫ్రెండ్స్‌మనీ, ఒకరికి ఒకరం సహాయ సహకారాలు చేసుకోవాలనీ, గర్ల్‌ఫ్రెండ్స్ లాగానే నిన్నూ భావించానే తప్ప నీపై అసభ్య ప్రవర్తన ఏదీ లేదనీ ప్రామిస్ చేసి చెపుతున్నాను. కానీ నీ వ్యవహారాలే నాకే మాత్రం నచ్చలేదు. ప్రేమా పెళ్ళీ అనే వ్యామోహం ఈ వయస్సులో, చదువుకునే విద్యార్థుల, విద్యార్థినుల మదిలో అసలే వుండకూడదు. అందుకు భిన్నంగా నీ ప్రవర్తన అగమ్య గోచరంగా వుంది. నీ శ్రేయస్సు కోరి చెపుతున్నాను. ఈ ఆలోచనలన్నీ మాని, మీ ఇంటికి వెళ్ళి మీ పెద్దలకు క్షమాపణలు చెప్పి బుద్ధిగా వుండటం మంచిది. ఫ్రెండ్‌గా నా మాట నేను చెప్పాను. వినటం వినకపోవటం ఇక ఇష్టంపై ఆధారపడి వుంటుంది" అన్నాడు ఓదార్పుగా హరిప్రసాద్.

"నీకూ నీ మాటలకు ఓ నమస్కారం. నీ సలహాల కోసం ఇక్కడ ఎవరూ కాచుకునే వారెవ్వరూ లేరు. నీ స్నేహం చూసీ, నీ మనసూ, వయసూ చూసి భ్రమపడ్డాను. బోల్తా పడ్డాను. నా మానాన నన్ను వదిలెయ్యి" ఏడుస్తూ ఆవేశంగా అరచింది. "యూస్‌లెస్ ఫెలో నీవింత అసమర్థుడివని తెలుసుంటే నీతో ఇక్కడికి వచ్చేదాన్ని కాదు. ఛ ఛ ఏంమగాడివో ఏమిటో సరే సరే నీ దగ్గర డబ్బేమైనా వుంటే ఈ చేతిలో పడేసి నన్నీ రూంలో వదిలెయ్" అన్నది కొంచెం ఉక్రోషం తగ్గిస్తూ.

"అలాగన్నావు బాగుంది. ఇదిగో నా దగ్గర ఐదు వందల నోటు మాత్రమే వుంది. అదీ నీ నిస్సహాయతకు జాలిపడి ఇస్తున్నాను. మళ్ళీ ఇస్తే ఇవ్వు ఇవ్వకున్నా ఫరవాలేదు. ఈ రూం తాళం చెవి ఇక్కడ వుంది. పోతే ఈ పక్క గూట్లో బయటి గదిలో పెట్టి పో. నన్ను మన్నించు నీకనుకూలంగా మాట్లాడనందుకు. నేను నీలా స్వేచ్ఛా జీవుణ్ణి కాను. బాధ్యతా బరువులున్న మనిషిని. నాకిక సెలవిస్తావా శుభా?" శాంత వదనంతో అన్నాడు హరి.

"నేను సెలవివ్వటమేమిటీ నీ కర్మకు నువ్వెళ్ళిపో గుడ్ బై" కోపంగానే జవాబిచ్చింది శుభ.

## భావోద్వేగం



చిట్టడవులు
మహారణ్యాలుగా మారినా
పిన్నేరు మున్నేరుగా
ప్రవహించనీ
శృతిలయలు
విస్ఫోటనంలో
బద్దలవనీ
గుండె గొంతులు
కల్సి
భావోద్వేగం
పర్వతాగ్నిలా
లావాలా ఉప్పొంగనీ
ఏం చెయ్యను చెలీ
నా కళ్ళ ముందే
హిమగిరుల్లాంటి
నీ కన్నీటి నురుగులో
చారల్లో ఫిలమెంట్‌లా
కొలిమిలా
మండుతున్న
నా హృదయం
ఘనీభవింపక
మున్నేరుగా
మారుతుంటే...

– డి. చందువంశీ

హరిప్రసాద్ 'బై' అని చెప్పి బయటకొచ్చి బండి స్టార్ట్ చేసి వెళ్ళిపోయాడు.

హరి వెళ్ళిపోగానే శుభ తలుపులు మూసుకుని పడుకుండిపోయింది. వివిధ ఆలోచనా తరంగాలలో దొర్లి దొర్లి అటూ ఇటూ పొర్లీ పొర్లీ లేమి నిద్రతోనే కాలం గడిపింది. ఉదయం సమయానికి ఒక స్థిర నిశ్చయానికి వచ్చి లేచి కాలకృత్యాలు తీర్చుకుని నీట్‌గా తయారై రూం తాళం వేసి బయట గూటిలో తాళం చెవి పెట్టి బస్టాండ్‌కు నడిచింది. బస్టాండ్‌లో ఉదయం ఆరు గంటలకు రెడీగా వున్న బోయిని పల్లి-అనంతపల్లి బస్సు ఎక్కి కూర్చుంది. కూర్చున్న ఐదు నిముషాలకే బస్సు కదిలింది. శుభలో ఆలోచనా తరంగాలు వేగంలా దొర్లుతున్నాయి. శుభ ఆలోచనలకు తట్టుకోలేకపోతున్నది. బస్సు కండక్టర్‌కు అనాలోచితంగానే డబ్బులిచ్చింది. టికెట్ చిల్లర కూడా అనాలోచితంగానే తీసుకుంది.

"బోయిని పల్లి స్టేజ్' కండక్టర్ అరచిన అరుపుకు ఈ లోకంలో కొచ్చి బస్సు దిగి నడిచింది.

శుభ ఇంటికి వచ్చి "అమ్మా నా తప్పేదో తెలిసి వచ్చింది. అమ్మాయిలు ఒంటరిగా బయట ప్రపంచంలో నెగ్గుకురాగలగటం అసాధ్యమమని తెలిపోయింది. స్నేహాలూ, బాయ్ ఫ్రెండ్స్‌తో తిరగటం తప్పనీ తెలుసుకున్నాను. అడ్డదారుల్లో తిరిగినా చెడిపోలేదు నేను. పవిత్రంగానే వున్నాను. నన్ను నమ్మండి. ప్లీజ్" అని కొంచెం సేపు ఆగి "నన్ను కొట్టి చంపినా నిజమే చెపుతున్నాను. నేనిక చదువుకోను, ఇంట్లోనూ ఏ పనీ పాటా చేయను. నాకు అర్జంటుగా బావతో పెళ్ళి చేయండి. నాపై ఇష్టం వున్నవాడితో పెళ్ళి జరిగితే సుఖపడతాననే నమ్మకం ఏర్పడింది. నా ఇష్టం కన్నా మీ ఇష్టంతో ఓ సాంప్రదాయానికి కట్టుబాటు ఏర్పడుతుంది. ఇందులో బలవంతాలూ, భంగపాట్లూ ఏమీ లేవు. ఇష్టపూర్వకంగానే చెపుతున్నాను. మీ మనశ్శాంతిని కూడా దృష్టిలో పెట్టుకుని నా పెళ్ళి సమస్య మీకిష్టమైన బావతోనే చేసుకుని నేనూ సుఖపడీ, మీకూ సంతోషం చేకూర్చాలని నిర్ణయించుకున్నాను. ఈ మాటలన్నీ నా హృదయపూర్వకం గానే అంటున్నాను" శుభ అలా అని బాత్‌రూం లోకి వెళ్ళిపోయింది.

మంజులమ్మ, మంజరమ్మ, శ్యాంసుందర్ మూర్తి సంతోషంతో ఉబ్బి తబ్బిబ్బయ్యారు. ✻